క్లుప్తంగా

భళా.. వృషభ రాజా !



మిరప పైరులో గుంటక లాగుతున్న బెల్డోణ పెద్ద రంగన్న వృషభాలు

చిప్పగిరి: ఖరీఫ్‌లో గాని రబీలో గానీ మామూలుగా వృషభాలు 10 ఎకరాలు సేద్యం పాయాలంటే తలకు మించిన భారం అవుతుంది. అలాంటిది మిరప పంటలో అంతర సేద్యంలో భాగంగా గుంటక పాయడం ఉదయం 6 గంటలకు మొదలు పెట్టి మధ్యాహ్నం 1 గంట వరకు ఏకంగా 18 ఎకరాలు పాసి మండలంలోని బెల్డోణ గ్రామానికి చెందిన అచ్చమ్మ గారి పెద్ద రంగన్న ఎద్దులు ఔరా అనిపించాయి. ఈ సందర్భంగా గుంటక పాసిన రైతులు వెంకటేష్, గుండప్పలను గ్రామస్తులు అభినందించారు.

ఐదు రోజుల పాటు వినాయక ఉత్సవాలు

ఎమ్మిగనూరుటౌన్: వినాయక మండలి సభ్యుల వినతి మేరకు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, డీఎస్పీ సీతారామయ్య పట్టణంలో ఐదు రోజుల పాటు వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు అనుమతించడంతో ఆ మేరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు స్థానిక గణేష్ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. గణేష్ ఉత్సవ కేంద్ర సమితి అధ్యక్షులు శివకుమార్, సభ్యులు కామర్తినాగేషప్ప, యూకే రామకృష్ణ, తోగట నరసింహులు, ప్రకాష్‌జైన్, లలిత్ జైన్ మాట్లాడారు. పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు ఐదు రోజుల పాటు చేసుకోవాలన్నారు. పోలీసు నిబంధనలు పాటిస్తూ ఆయా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులు తెలుగు రాముడు, వెంకటగిరి, రాజేష్, కృష్ణవేణి, శీను పాల్గొన్నారు.

విద్యార్థినుల చదువుకు ప్రోత్సాహం



చెక్కులను అందజేస్తున్న కెనరా బ్యాంకు అధికారులు

చిప్పగిరి: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో విద్యాజ్యోతి స్కాలర్‌షిప్‌ల పంపిణీలో భాగంగా విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచిన చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను మంగళవారం బ్యాంకు సిబ్బంది అందించారు. ఈ సందర్భంగా చందు, గీతా మాధురి, అనితలకు రూ.5 వేలు, జీఎస్ షర్మిలకు రూ 2,500 చొప్పున అందించారు. బ్యాంకు మేనేజర్ రవి, ప్రధానోపాధ్యాయుల లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.


మాంసం దుకాణాలపై దాడులు

ఆలూరు: నియోజకవర్గ కేంద్రంలోని పలు కాలనీలలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం రోజున కొందరు వ్యాపారులు చికెన్, మటన్ విక్రయిస్తున్నట్లు గ్రామస్తులు పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేయడంతో వారు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ కృష్ణకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి కొందరు మటన్, చికెన్ విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు చేశామన్నారు. ఆయా దుకాణాలలో ఖాటా మిషన్లను స్వాధీనం చేసుకుని, కోళ్లను నిల్వ ఉంచే ఫారంలకు తాళాలు వేశామన్నారు. బిల్‌కలెక్టర్లు, మేస్త్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ అమ్మకాల నిలుపుదల

మద్దికెర: స్థానిక లేపాక్షి ఫర్టిలైజర్స్ షాప్‌లో పలు ఉత్పత్తుల అమ్మకాలు నిలుపుదల చేసినట్లు ఏఓ రవి తెలిపారు. ఆయన మంగళవారం ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్‌లో పొందుపరచని మందులను విక్రయిస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో రూ.1,17,729 విలువ చేసే ఉత్పత్తుల విక్రయాలు నిలుపుదల చేసినట్లు చెప్పారు. దుకాణదారులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని లేకపోతే షాప్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి



ఫ్లకార్డులు ప్రదర్శిస్తున్న కర్లకుంట స్కూల్ విద్యార్థులు

కృష్ణగిరి: మండల పరిధిలోని కర్లకుంట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ వాడకం కలిగే అనర్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. జెండా పండుగ పురస్కరించుకుని మంగళవారం విద్యార్థికి భూమాత వేషధారణ వేయించి 'ప్లాస్టిక్ మానేయండి – మమ్మల్ని కాపాడండి' అంటూ ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామంలో పర్యటించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఆ వ్యర్థాలు భూమిలో కలిసి విషపూరితం అవుతున్నాయని, దీంతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని క్రమంగా నిషేధించాలని అవగాహన కల్పించారు.



మున్సిఫ్ కోర్టు వద్ద జెండా ఎగురవేస్తున్న జడ్జి గురు అరవింద్



జెండాకు వందనం చేస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి



దేవనకొండలో జెండా వందనం చేస్తున్న ఎస్‌ఐ భూపాలుడు



ఎమ్మిగనూరు స్కూల్లో దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు



బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో ఎన్‌సీసీ విద్యార్థుల ఫిరమిడ్ ప్రదర్శన



నందవరం ఎంపీడీఓ కార్యాలయంపై జెండా ఎగుర వేస్తున్న దృశ్యం

జాతీయ జెండా రెపరెపలు

పత్తికొండటౌన్: స్వాతంత్య్ర ఫలాలు అన్నివర్గాల ప్రజలకు అందాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుని అందరూ అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, జూనియర్ సివిల్‌జడ్జి వి.దివ్య అన్నారు. మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పత్తికొండ నియోజకవర్గంలోని 5 మండలాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌డీఓ కార్యాలయంలో ఆర్‌డీఓ మోహన్‌దాసు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విష్ణుప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ మురళీమోహన్, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నారాయణదాసు, తదితరులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. వారు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలతోనే మన దేశానికి స్వాతంత్య్రం వచ్చిందన్నారు. జాతీయ నాయకుల సేవలను సదా స్మరించుకోవాలన్నారు. వారు చూపిన బాటలో పయనిస్తూ అభివృద్ధి సాధించాలన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణదాసు, పార్టీ నాయకులు సోమశేఖర్, శ్రీరంగడు, పల్లెప్రతాప్‌రెడ్డి, రామచంద్ర, కారం నాగరాజు, భాస్కర్‌నాయక్, నజీర్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరుటౌన్: నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం 77వ స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పట్టణంలోని ఎంఎస్ బాలికల హైస్కూల్, టౌన్ బ్యాంక్ వద్ద వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, కమిషనర్ గంగిరెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించి మున్సిపాలిటీ పరిధిలోని పలు రంగాల్లో సేవలందించిన సిబ్బందికి ప్రసంశాపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక హౌసింగ్ కార్యాలయం వద్ద డీఈ ప్రసాద్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద అధికారి రామ్‌దాస్ తదితరులు జెండా ఆవిష్కరణ చేశారు. స్థానిక ఎంఎస్ బాలికల జెడ్పీ హైస్కూల్‌లో ఎన్‌సీసీ, స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులతో పాటు వీవర్స్ కాలనీ హైస్కూల్ విద్యార్థులు నిర్వహించిన యోగా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి

ఎమ్మిగనూరురూరల్: కడిమెట్ల సహకార సొసైటీలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి, గుడేకల్ జెడ్పీ పాఠశాలలో ఏపీ వీరశైవ లింగాయతీ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో తహశీల్దార్ అంజనేయులు, ఏడీఏ మహమ్మద్‌ఖాద్రి, ఎంపీపీ గొల్ల కేశన్న, ఎంపీడీవో బంగారమ్మ, డీఎస్పీ సీతారామయ్య, బనవాసి జవహర్ నవోదయ విద్యాయలంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బీఆర్.బసిరెడ్డి తదితరులు జాతీయ జెండావిష్కరణ చేశారు.

నందవరం: అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎంపీడీఓ దశరథ రామయ్య, సర్పంచ్ సరస్వతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కే.పేట, జోహరాపురం గ్రామాల్లో నా భూమి – నా దేశం కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాల అధికారులు, గ్రామస్తులు జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టారు. కే.పేట గ్రామంలో అమరవీరుడు ఆర్మీ జవాన్ కురవ మనోహర్ విగ్రహనికి గ్రామ సర్పంచ్, ఎంపీడీఓ పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఆయన తల్లిదండ్రులు నాగప్ప, భీమక్క దంపతులను శాలువ, పూలమాలలతో సన్మానించారు. మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

తుగ్గలి: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాతన జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు అంకిత, సుస్మితలకు పీఎంసీ చైర్మన్ కోదండ మొదటి, రెండవ బహుమతుల కింద 6, 5 తులాల వెండి మెడల్స్‌ను అందజేశారు. హెచ్‌ఎం, సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు విద్యార్థినులను సన్మానించారు.



జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



ఎమ్మిగనూరులో జాతీయ పతాకంతో వేణు పాఠశాల విద్యార్థుల ర్యాలీ



గోనెగండ్ల ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ టీ.నసురుద్దీన్



జోహరాపురంలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఏనుగుబాల గ్రామ పాఠశాలలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమం



రాతనలో విద్యార్థినులకు వెండి పతకాలు అందజేస్తున్న దృశ్యం



భరతమాత వేషధారణలో విద్యార్థినుల ప్రదర్శన



కటారుకొండ ఉన్నత పాఠశాలలో విద్యార్థినికి నగదు బహుమతి అందిస్తున్న మాధవరావు



అల్లుగుండు హైస్కూల్‌లో విద్యార్థికి నగదు బహుమతి అందిస్తున్న శ్రీరాంరెడ్డి



ఆస్పరిలో స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు



ఆలూరు వ్యవసాయ మార్కెట్‌యార్డులో జెండాను ఎగుర వేస్తున్న చైర్మన్ నారాయణ, సభ్యులు



ఐఎఫ్‌బీని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత గుమ్మనూరు నారాయణస్వామి



ఆలూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మంగమ్మ, జెడ్పీటీసీ శేఖర్, దేవరగట్టు చైర్మన్ శ్రీనివాసులు



చిప్పగిరిలో జెండా ఆవిష్కరణ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు విరుపాక్షి, ఎంపీపీ జూటూరు హేమలత



ఆస్పరి సొసైటీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన చైర్మన్ కట్టెల గోవర్ధన

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పత్తికొండటౌన్: వైఎస్సార్‌సీపీ పాలనలో పార్టీలు, కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మంగళవారం ఉదయం పత్తికొండ పట్టణం గ్రామ సచివాలయం–5 పరిధిలోని 18వ వార్డు కుమ్మరివీధి, సాయిబాబా గుడి ఎదురుగా, లక్ష్మీనగర్, సాయంత్రం 17వ వార్డు పరిధిలోని ఎస్‌ఆర్ నగర్, ఆర్‌టీసీ బస్టాండు కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి విస్తృతంగా పర్యటించారు. దీంతో పత్తికొండ మండలంలో అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98.6 శాతం అమలు చేశామన్నారు. దళారులు లేకుండా, సచివాలయ సిబ్బంది, వలంటీర్ల ద్వారా ఇళ్ల వద్దకే పథకాలు అందజేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో అర్హులైన పేదలకు పథకాలు అందకుండా చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజలందరూ ఈ మార్పును గమనించాలన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ నారాయణదాసు, మాజీ ఎంపీపీ ఎస్.నాగరత్నమ్మ, సర్పంచ్ కొమ్ముదీపిక, మాజీ సర్పంచ్ సోమశేఖర్, ఉప సర్పంచ్ పల్లె కళావతి, నాయకులు పల్లె ప్రతాప్‌రెడ్డి, లలితారామచంద్ర, శ్రీరంగడు, కారం నాగరాజు, టీఎండీ హుసేన్, తదితరులు పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

అమృత్ సరోవర్ కింద చెరువుల అభివృద్ధి

కృష్ణగిరి: అమృత్ సరోవర్ కింద కేంద్ర ప్రభుత్వం చెరువుల్లో అభివృద్ధి పనులు చేపట్టి నీటి నిల్వను పెంచేందుకు చర్యలు తీసుకుందని ఏపీఓ శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని పెనుమాడ గ్రామ చెరువులో అమృత్ సరోవర్ కింద ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశంలో సిబ్బందితో కలిసి జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పెనుమాడ చెరువులో అమృత్ సరోవర్ కింద పూడికతీత, కట్టకు మట్టి, కంప తొలగింపు తదితర పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇలా మండలంలోని అన్ని చెరువుల్లో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మొక్కలు నాటడమే గాకుండా వాటిని పరిరక్షించినప్పుడే వృక్షాలుగా మారుతాయన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వరయ్య, భాస్కర్, రాజశేఖర్, మాదులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నాటుసారా విక్రేతల అరెస్ట్

గోనెగండ్ల: మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో నాటుసారా తయారు చేస్తున్న ఐదుగురు వ్యక్తులను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తిమ్మారెడ్డి తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు.. గంజిహళ్లి గ్రామానికి చెందిన తలారి ఆంజనేయులు, కురువ వెంకటేష్, పైయింటి రంగస్వామి, దండు మద్దిలేటి, కురువ దరగయ్యలు కలిసి గ్రామ సమీపంలోని పంట పొలాల్లో నాటుసారా తయారు చేసుకొని అదే గ్రామంలో వాల్మీకి విగ్రహం సమీపంలో విక్రయిస్తున్నారన్నారు. తమకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించి 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ఐదుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే నాటుసారా తయారు చేస్తున్న స్థావరానికి వెళ్లి బెల్లం ఊటను ధ్వంసం చేశారు.

ఎలక్ట్రికల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆలూరు రూరల్: ఎలక్ట్రికల్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీహరిరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్లు ఎంత మంది ఉన్నారు, వారి జీవన విధానం, స్థితిగతులపై చేపట్టిన సర్వేలో భాగంగా మంగళవారం ఆయన ఆలూరులో ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాల్‌రాజు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్లు పనిచేస్తున్నారని చెప్పారు. వారి సమస్యలు, అందాల్సిన సంక్షేమ పథకాలను తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలిపారు. ఆలూరు ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు ఏకాంబరం, అంజి రెడ్డి, ఖాసీం, నాగరాజు, ఏడు కొండలు, బాషా తదితరులు ఉన్నారు.



ఆలూరులో మాట్లాడుతున్న శ్రీహరిరావు

బీజేపీ నాయకుడి మృతికి నివాళి

మద్దికెర: బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రంగాగౌడ్ మృతికి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి నివాళులర్పించారు. మంగళవారం పెరవలి గ్రామానికి చేరుకుని ఆయన మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మంచి ఆత్మీయున్ని కోల్పోయామని, ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ మాట్లాడేవారన్నారు. సాయంత్రం అశ్రునయనాల మధ్య రంగాగౌడ్ అంత్యక్రియలు నిర్వహించారు.

మహిళపై లైంగిక దాడి

తుగ్గలి: ఓ మహిళపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగుచూసిన ఘటనకు సంబంధించి బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన ఎస్సీ మహిళ (35) ఈ నెల 5వ తేదీన పొలం పనులకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా అదే గ్రామానికి చెందిన రామానాయుడు, ఉపేంద్ర గౌడ్ చెట్ల పొదల్లోకి బలవంతంగా లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు. అంతేకాకుండా ఈ దృశ్యాలను వాట్సాప్‌లో పెట్టడంతో విషయం వెలుగులోకి వచ్చింది. తనను బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు బాధిత మహిళ ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తుగ్గలి ఎస్‌ఐ మల్లికార్జున మంగళవారం తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని ఏనుగుబాల గ్రామంలో సోమవారం పొలం పనికి కూలికి వెళ్లి పాము కాటుకు గురై మృతి చెందిన చాకలి ఉరుకుందమ్మ కుటుంబానికి ఎస్సీ కాలనీకి చెందిన సింగనేటి శివ రూ.5,016 సాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. మృతురాలికి నలుగురు సంతానం అని, కూలి పనులు చేసుకొని జీవనం సాగించే వారి కుటుంబంపై విధి చిన్నచూపు చూసిందన్నారు. మానవతదృక్పథంతో తనకు చేతనైన సాయం చేస్తున్నానని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

వేలంలో రూ. 2.02 లక్షల ఆదాయం

ఆస్పరి: మండలంలోని తంగరడోన గ్రామంలో నిర్వహించిన టెంకాయల విక్రయ హక్కుల వేలం రూ.2.02 లక్షలు పలికింది. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు తంగరడోన గ్రామంలో జరిగే చింతలముని స్వామి, నల్లారెడ్డి స్వామి ఉత్సవాల్లో టెంకాయలు అమ్ముకునేందుకు ఆలయ చైర్మన్ పార్వతి ఆధ్వర్యంలో మంగళవారం వేలం నిర్వహించారు. ఈ వేలంలో ఇద్దరు పాటదారులు పాల్గొన్నారు. చివరకు ఆస్పరికి చెందిన సంజన్న రూ. 2.02 లక్షలకు పాడి హక్కులను దక్కించుకున్నారు. గతేడాది కంటే ప్రస్తుతం వేలం ద్వారా రూ. 6 వేలు ఆదాయం పెరిగినట్లు నిర్వాహకులు వెల్లడించారు. సర్పంచ్ శంకరమ్మ, గ్రామ పెద్దలు సీతారామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకన్న, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం



జేడీ వరలక్ష్మీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎమ్మిగనూరు ఏఓ మహేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరురూరల్: 77వ స్వాత్యంత్ర్య దిన వేడుకలను పురస్కరించుకొని మండల వ్యవసాయాధికారి మహేశ్వరరెడ్డి ఉత్తమ ఏఓగా మంగళవారం కర్నూలులో జేడీ వరలక్ష్మీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డును అందుకున్నందుకు తన బాధ్యత పెరిగిందని ఏఓ మహేశ్వరరెడ్డి తెలిపారు.

ఎమ్మిగనూరుటౌన్: ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కండక్టర్ యం.జయమ్మ బెస్ట్ ఈపీకే సాధించడంలో ఉత్తమ ప్రతిభ చాటడంతో ఆదర్శ ఉద్యోగిగా ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం తన కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజారవాణా అధికారి వెంకటరామం ఆమెకు అభినందన పత్రాన్ని అందజేశారు.



కండెక్టర్ జయమ్మకు అభినందన పత్రం ఇస్తున్న జిల్లా ప్రజా రవాణా అధికారి

కొనసాగుతున్న ప్రచారం

వెల్దుర్తి: మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లె 3వ వార్డు, ఎల్ నగరం పంచాయతీలోని పక్కిలివాని పల్లె 2వ వార్డు స్థానాలకు పోటీలో నిలిచిన అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతోంది. బొమ్మిరెడ్డిపల్లెలో అభ్యర్థి తలారి బోయ ఎల్లమ్మకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చక్రపాణి రెడ్డి, రంగయ్య, భాస్కర్ నాయుడు తదితరులు మంగళవారం గొను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. పిక్కిలివాని పల్లెలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు నక్క లోకేశ్ తనకు కేటాయించిన కుక్కర్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.



బొమ్మిరెడ్డిపల్లెలో అభ్యర్థి బోయ ఎల్లమ్మకు మద్దతుగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

నందవరం: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ప్రధానోపాధ్యాయురాలు లలిత అరుణ కుమారి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగలదిన్నె జెడ్పీ పాఠశాలలో 2023లో పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జంపుల శేఖర్ (569)కు ప్రథమ బహుమతి రూ.6 వేలు, మొమెంటో, బన్నెల కల్యాణ్‌రామ్ (558) కు మొమెంటో, రూ.5 వేలు నగదు పురస్కారాలను పూర్వ విద్యార్థులు సహకారంతో అందజేశారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.



నాగలదిన్నెలో జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేస్తున్న దృశ్యం

నేతాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

పత్తికొండటౌన్: పత్తికొండ పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఏర్పాటు చేయాలని న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం బార్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.రంగస్వామి, సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ, మల్లికార్జున, నరసింహయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులు స్థానిక తహసీల్దార్ విష్ణుప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్య్ర సమరయోధుడు, అజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు సుభాష్‌చంద్రబోస్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. న్యాయవాదులు సోమప్ప, మహేశ్, నారాయణస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్‌బాబు, అశోక్, వాసు, వీరేశ్ పాల్గొన్నారు.